# తెలంగాణా ప్రభుత్వం

# ఉపాధ్యాయ విద్యా కళాశాల (గిరిజన సంక్షేమం)::

# భద్రాచలం

(రాష్ట్రంలోనీ  షెడ్యూల్ ప్రాంతాలలో నివసించే గిరిజన అభ్యర్థుల సంక్షేమార్థం ఏర్పాటు చేయబడిన ఏకైక,  ప్రత్యేక ఉపాధ్యాయ విద్యా కళాశాల)

## D.El.Ed. కోర్స్ ప్రవేశ నియమ నిబంధనలు -2017

1. డైట్ సెట్-2017 మరియు ప్రభుత్వ ఉత్తర్వులు, మార్గదర్శకాలు ప్రకారం ఉపాధ్యాయ విద్యా కళాశాల (గిరిజన సంక్షేమం), భద్రాచలం నందు డి.ఎల్.ఎడ్. కోర్స్ నందు 3వ బ్యాచ్ ప్రవేశాలు 2017-19 విద్యా సంవత్సరమునకు ప్రారంభిచనైనది.

2. ఈ కళాశాల లో గల 50 సీట్లు రాష్ట్రంలో గల వివిధ షెడ్యూల్డ్ ప్రాంతలలో అర్హులైన గిరిజన విద్యార్థులతో నింపుట జరుగుతుంది.

3. పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు నెం.1. తేది 04.08.2014. ప్రకారం ఇంటర్మీడియట్ కోర్స్ నందు పొందిన మార్కుల మెరిట్ ఆధారంగా విద్యార్థులకు ప్రవేశం కల్పించటం జరుగుతుంది.

4. డైట్ సెట్ -2017 మార్గదర్శకాల ప్రకారం D.El.Ed. కోర్స్ లో ప్రవేశం పొందుటకు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ లేదా తత్సమానమైన కోర్స్ నందు కనీసం 45% మార్కులతోఉత్తీర్ణులై ఉండాలి.

5. డైట్ సెట్ -2017 మార్గదర్శకాల ప్రకారం D.El.Ed. కోర్స్ లో ప్రవేశం పొందుటకు ఇంటర్మీడియట్ నందు ఒకేషనల్ కోర్స్ చదివిన వారు అర్హులు కాదు.
6. డైట్ సెట్ -2017 మార్గదర్శకాల ప్రకారం D.El.Ed. కోర్స్ లో ప్రవేశం పొందుటకు కనీస వయస్సు 1 సెప్టెంబర్-2017 నాటికీ 17 సంవత్సరాలు నిండి ఉండాలి, గరిష్ట వయో పరిమితి లేదు.

7. డైట్ సెట్ -2017 మార్గదర్శకాల ప్రకారం D.El.Ed. కోర్స్ ప్రవేశాలలో మహిళలకు 33 1/3 శాతం రిజర్వేషన్ కలదు. ఒకవేళ మెరిట్ నందే కోటా పూర్తి అయిన, రిజర్వేషన్ వర్తించదు.
8. డైట్ సెట్ -2017 మార్గదర్శకాల ప్రకారం D.El.Ed. కోర్స్ ప్రవేశాలలో ప్రత్యేక కేటగిరీ విద్యార్థులకు రిజర్వేషన్ వర్తిస్తుంది.

   ఎ. దివ్యాంగులకు 3% రిజర్వేషన్ వర్తిస్తుంది, వీరిలో దృష్టి లోపం కలవారికి -1%, వినికిడి

   లోపం కలవారికి -1% మరియు శారీరక వికలాంగులకు-1%.,

   బి. ఆర్మీ, డిఫెన్స్ లో పనిచేసిన వారి పిల్లలకు 2% రిజర్వేషన్ వర్తిస్తుంది.

   సి. ఎన్ .సి.సి., స్కౌట్స్ & గైడ్స్ (రాష్ట్రపతి అవార్డు స్కౌట్స్ & గైడ్స్ మాత్రమే) మరియు

   స్పోర్ట్స్ & గేమ్స్ వారికీ ½ శాతం చొప్పున రిజర్వేషన్ వర్తించును.

   పై కేటగిరీ లో తగిన అభ్యర్థులు లేనిచో మిగిలిన సీట్లను జనరల్ కేటగిరీ కి చెందిన

   అభ్యర్థులతో నింపబడును.
9. దరఖాస్తులు రాష్ట్రంలోని అన్ని ఐ.టి.డి.ఎ. కార్యాలయాల లోను మరియు కళాశాల లోను ఉచితంగా పంపిణి చేయడం జరుగుతుంది. మరియు కళాశాల

వెబ్ సైట్ www.tribalbedcollegebcm.org నందు డౌన్ లోడ్ చేసుకోవచ్చును.

**10.** పూర్తి చేసిన దరఖాస్తును తగిన ప్రతులు జత చేసి కళాశాలకు వ్యక్తిగతంగా కానీ పోస్ట్ ద్వారా కానీ అందజేయాలి. పూర్తి చేసిన దరఖాస్తును కళాశాలకు చేరుటకు చివరి తేది.**16.06.2017.**

11. పూర్తి చేసిన దరఖాస్తు తో పాటు రు.100/- విలువగల ఇండియన్ పోస్టల్ ఆర్డర్ జత చేయాలి, పోస్టల్ ఆర్డర్ జత చేయని దరఖాస్తులు పరిశీలించ బడవు.

12. డైట్ సెట్ -2017 మార్గదర్శకాల ప్రకారం మెరిట్ లిస్ట్ రుపొందిచటం జరుగుతుంది.

13. సీటు పొందిన విద్యార్థులకు తగు సమాచారాన్ని కాల్ లెటర్ ద్వారా తెలియజేయటం జరుగుతుంది.

14. డైట్ సెట్ -2017 మార్గదర్శకాల ప్రకారం పూర్తి పారదర్శకంగా ఎంపిక జరుగుతుంది.

15. ఎంపిక కాబడిన విద్యార్థులకు నిర్ణయించబడిన తేదిలలో కౌన్సిలింగ్ నిర్వహించబడును.

సం//

**ప్రధానచార్యులు**

**ఉపాధ్యాయ విద్యా కళాశాల (గిరిజన సంక్షేమం)**

**భద్రాచలం**